సంత అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం

మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు

విశాలాంధ్ర-నరసన్నపేట: పట్టణంలో ప్రతీ సోమవారం జరిగే సంతలో వ్యాపారులకు, వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకుంటామని మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు అన్నారు. మంగళవారం ఆయన పంచాయితీ పారిశుద్ధ్య సిబ్బందితో సంతతోటను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సోమవారం జరిగే ఈ సంతకు నరసన్నపేట చుట్టు ప్రక్కలా వున్న సుమారు 35గ్రామాల నుండి వ్యాపారులు, కొనుగోలుదారులు వస్తుంటారని తెలిపారు. వీరి సౌకర్యార్థం జెసిబితో సంత తోట చదును చేసి, భవిష్యత్తులో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుంగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయితీ వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు, ఎంపిటిసి, నాగవంశం శ్రీనివాసరావు, ఈవో, సవర చిన్నారావు, పారిశుద్ధ్య సిబ్బంది మహేష్, ఇట్రాజు రమణ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని బాధితులకు ఎమ్మెల్యే నిత్యవసర వస్తువులు అందజేత

విశాలాంధ్ర-రణస్థలం : రావాడ గ్రామంలో అగ్నిప్రమాదంలో కాలిపోయిన ఇళ్లను ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ సందర్శించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలం రావాడ గ్రామంలో ఎస్సీ కోలనిలో అగ్నిప్రమాదంలో ముక్కు రమణ, ముక్కు అకంమ్మ, యామల రాము, యామల మజ్జి, యామల లచ్చుము, యామల చిన్నకు చెందిన పురీళ్లు అగ్ని ప్రమాదంలో కాలిపోయాయి. కాలిపోయిన ఇల్లులను సందర్శించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన నిత్యవసర వస్తువులు, బట్టలు, వంట సామాగ్రిని బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే కిరణ్ కుమార్ చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రణస్థలం మండలం జడ్పీటీసీ టొంపల సీతారాం,వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

108 సిబ్బందికి శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-పలాస : పలాస సామాజిక ఆసుపత్రి ఆవరణలో 108 సిబ్బందికి మంగళవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. సంస్థలో పనిచేస్తున్న సిబ్బందికి నూతన పోకడలకు అనుగుణంగా జిల్లా ఏఈఎంఎస్ మేనేజర్ హరిప్రసాద్ పలాస ఓయీ జగన్ పర్యవేక్షణలో ఓజేటి నెయ్యిల కృష్ణ శిక్షణ తరగతులు నిర్వహించారు. గుండె ఆరోగ్య సమస్యలు వాటి నివారణ, ఆపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తులకు సిపిఆర్ చేయు విధానం,ఈసీజీ ,ఏసీఎల్ఎస్ ఎయిర్ వే మేనేజ్మెంట్, 108 అంబులెన్స్‌లో ఉండే పరికరాలు, మందులు వాటి ఉపయోగాల గురించి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలాస డివిజన్ పరిధిలో పనిచేస్తున్న ఈ.యం.టి.లు పాల్గొన్నారు.

గ్రీక్స్ పోటీల్లో మోడల్ స్కూల్ విధ్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-నరసన్నపేట : ఏపి మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలకు చెందిన విధ్యార్థులు జోన్-3, గ్రీక్స్ ఆటల పోటీల్లో ప్రతిభ కనబర్చారని కళాశాల ప్రిన్సిపాల్, పైడి ప్రవీణ తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల జిల్లాలోని కళింగపట్నంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడల పోటీల్లో స్కూల్‌కి చెందిన ఆరవ తరగతికి చెందిన విధ్యార్థిని, పి.ఝాన్సీ, 400మీటర్లు, 800మీటర్లు, 1500మీటర్లు పరుగుపందెంలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారని అన్నారు. అలాగే ఎనిమిదవ తరగతి చదువుతున్న జి.మధురిమ 400 మీటర్లు, 800మీటర్లు పరుగు పందెంలో ద్వితీయస్థానం సాధించిందని తెలిపారు. అలాగే 9వ తరగతికి చెందిన జె.సుకన్య హైజంప్‌లో ప్రథమ స్థానం, 200మీటర్ల పరుగుపందెంలో ద్వితీయ స్థానం కైవసం చేసుకోగా, 8వ తరగతి చదువుతున్న ఎం.తనుశ్రీ 800మీటర్ల పరుగుపందెంలో తృతీయ స్థానం సాధించగా, 9వ తరగతి చదువుతున్న పి.తేజఈశ్వరి 400మీటర్లు పరుగులో తృతీయ స్థానం, 1500 మీటర్ల పరుగులో ప్రథమ స్థానం, 3000మీటర్ల పరుగులో ప్రథమ స్థానం కైవసం చేసుకుందని అన్నారు. 9వ తరగతికి చెందిన జి.యశస్వి 800మీటర్ల పరుగులో ద్వితీయ స్థానం, 1500 మీటర్ల పరుగులో తృతీయ స్థానం సాధించగా, 10వ తరగతికి చెందిన పి.యమున 3000మీటర్ల పరుగులో తృతీయ స్థానం కైవసం చేసుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా విజేతలైన విధ్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ పుష్పగుచ్ఛమిచ్చి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు పిడి, ఎం.నీలం పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఊతం

దుద్ది శ్రీనివాస్ రూ.3లక్షలు విరాళం

విశాలాంధ్ర-సోంపేట : సోంపేటతో పాటు చుట్టుప్రక్కల రోటరీక్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులకు సోంపేటకు చెందిన సామాజిక కార్యకర్త, రోటరీక్లబ్ అధ్యక్షుడు, శ్రీశయన చైతన్యదీపిక కార్య నిర్వాహక సభ్యుడు దుద్ది శ్రీనివాసరావు తనవంతుగా 3 లక్షల రూపాయల విరాళం అందజేసి అందరిచే శభాష్ అనిపించుకున్నారు. సోంపేట పట్టణంలో బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో వాకింగ్ ట్రాక్ నిర్మాణం, పట్టణంలో సులభ్ కాంప్లెక్స్, వ్యాయామశాల ఏర్పాటు, కంచిలి సమీపంలో స్వర్గధామం అభివృద్ధి కొరకు తవవంతుగా భారీ విరాళాన్ని అందించడం పట్ల రోటరీక్లబ్ సభ్యులు సోంపేట పట్టణవాసులు దుద్ది శ్రీనివాస్‌ను అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాల మైదానంలో ఏర్పాటు చేస్తున్న వాకింగ్ ట్రాక్ పనులను శ్రీనివాస్‌తో పాటు రోటరీ ప్రతినిధి రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలకు సహాయం చేయడం తన అభిమతమని అవకాశం ఉన్నంత వరకు జీవితంలో ప్రజాసేవకు అంకితమవ్వడమే తన ధ్యేయమని అన్నారు.

మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

అధికారులకు కలెక్టర్, ఎస్పీ దిశా నిర్దేశం

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: జిల్లాలో మాదకద్రవ్యాలు వినియోగం నియంత్రణకు అధికారులు సమన్వయంతో పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ శ్రీకేష్ బి లాఠకర్, జిల్లా ఎస్పీ జి.ఆర్ రాధిక అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో వర్చ్యువల్ ద్వార జరిగిన జిల్లా స్థాయి కమిటీ సమన్వయ (నార్కో కోఆర్డినేషన్) సమావేశంలో కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ శ్రీ కేష్ బి లాఠకర్, కన్వీనర్ గా జిల్లా ఎస్పీ జి ఆర్ రాధిక, సభ్యులుగా ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్, సబ్ కలెక్టర్, ఆర్డీఓలు, డీఈఓ, డీఎంహెచ్, జిల్లా వ్యవసాయాధికారి పాల్గొన్నారు. ఈ క్రమంలో ముందుగా గత నెలలో జరిగిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల, అమలు, నియంత్రణ చర్యలపై సమావేశంలో కలెక్టర్, ఎస్పీ చర్చించారు. ఈ సమన్వయ సమావేశంలో కమిటీ చైర్మన్ కలెక్టర్ మాట్లాడుతూ అవగాహన లేకపోవడం మాదక ద్రవ్యాలకు యువత ఎక్కువగా ఆకర్షితులవుతున్నారని తెలిపారు. మాదకద్రవ్యాలు వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలపై అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. విద్య సంస్థలలో చేపట్టినున్న అవగాహన కార్యక్రమాలు వివరాలు, సమాచారాన్ని ఫోటోలతో కూడిన పీపీటీని జిల్లా పోలీస్ కార్యాలయంలో అందజేయాలని ఆయన పేర్కొన్నారు. ఇతర మత్తు పదార్థాల వినియోగంపై కళాశాలల యాజమాన్యాలు దృష్టి పెట్టాలని, తల్లిదండ్రులకు పిల్లలపై నియంత్రణ లేక డ్రగ్స్, గంజాయి వంటి వాటికి బానిసలవుతున్నారన్నారు. డ్రగ్స్ వినియోగంపై ఎలాంటి సమాచారం ఉన్నా స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియజేయాలని సూచించారు.

జిల్లా ఎస్పీ రాధిక మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం నియంత్రణ చర్యలలో భాగంగా లాడ్జ్ , హొటల్లో బస చేసే కొత్త వ్యక్తుల వివరాలు నమోదు కొరకు లాడ్జి విజిటర్ మోనిటరింగ్ సిస్టం అనే నూతన యాప్‌ను అందుబాటులోకి తెచ్చి కొత్త వ్యక్తులపై నిఘా ఉంచమని ఆమె తెలిపారు. జిల్లా సరిహద్దు కేంద్రాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి గత నెలలో ఇచ్ఛాపురం పరిధిలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది గంజాయి తరలిస్తున్న ఒక లారీని పట్టుకోవడం జరిగిందని వివరించారు. అదేవిధంగా జిల్లా పోలీస్ యంత్రాంగం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం సమన్వయంతో 21 కేంద్రాల్లో మాదక ద్రవ్యాలు వినియోగం వలన కలిగే దుష్ప్రభాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఎస్పీ పేర్కొన్నారు. వినియోగం లేకుండా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ బి జెడి ఎన్.మణికంత, ఎడిషన్ ఎస్పి విఠలేశ్వర రావు,డిఎస్పీ విజయ కుమార్,సిఐలు వీ శ్రీనివాస్, ఎస్ రామకృష్ణ, శ్రీనివాసరావు, కేంద్ర ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారి పి.కె మొహంతో పాత్రో,ఎస్ఈబి అధికారులు, వర్చ్యువల్ ద్వారా ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

తారు రోడ్డు పనులు పరిశీలన

విశాలాంధ్ర-పలాస : కాశీబుగ్గ కెటిరోడ్ విస్తరణ పనుల్లో భాగంగా కెటిరోడ్ ఇరువైపుల జరుగుతున్న తారురోడ్డు పనులను మంగళవారం మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు పరిశీలించారు. రోడ్డు పనులలో ఎక్కడ రాజీ పడవద్దని నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని గుత్తేదారుడుకు సూచించారు. ఆయనతోపాటు కమీషనర్ టి.నాగేంద్రబాబు ఎఇ అవినాష్, కోఆప్షన్ మెంబర్ బమ్మిడి సంతోష్‌కుమార్‌లు పాల్గొన్నారు.

కరువు ప్రాంతంగా ప్రకటించేంత వరకూ పోరాటం

సిపిఐ నేత నారాయణస్వామి

విశాలాంధ్ర-సోంపేట : ఇచ్ఛాపురం నియోజకవర్గంలో నాలుగు మండలాలతో పాటు మున్సిపాలిటీని ప్రభుత్వం వెంటనే కరువు ప్రాంతంగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఇచ్ఛాపురం నియోజకవర్గం సిపిఐ ఇన్‌చార్జ్ సాలిన నారాయణస్వామి డిమాండ్ చేశారు. సిపిఐ నేత ఐనింటి లోకనాథంతో కలిసి కంచిలి మండలం కుంబరినౌగాం గ్రామంలో పంట పొలాల్లో కమ్యూనిస్ట్ పతాకాలు చేపట్టి రైతులతో కలిసి నిరసన తెలిపారు. అప్పులు చేసి వ్యవసాయం చేసిన రైతులు పూర్తిగా నష్టపోయారని అన్నారు. వర్షాలు లేక నీటి వనరులు లేక ఈ ఏడాది కరువు విలయ తాండవం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగానికి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పశువైద్య శాఖలో ఉద్యోగ నియామకాలపై ఎస్సీలకు అన్యాయం

ఓ నిరుద్యోగి ఆవేదన

విశాలాంధ్ర-సంతబొమ్మాలి : ఈనెల 20న విడుదల చేసిన ప్రభుత్వ పశు వైద్య శాఖలో ఉద్యోగం నియామకాలలో, ఎస్సీలకు తగిన రిజర్వేషన్ కల్పించలేదని బోరుభద్ర గ్రామానికి చెందిన నిరుద్యోగి కొప్పల జోగారావు ఆవేదన వ్యక్తం చేశారు. నోటిఫికేషన్‌లో ఉద్యోగ నియామకాలు జరిపినప్పుడు కనీసం ఏడు శాతం రిజర్వేషన్ ఉంటుందని, నియమకాల్లో ఒక్కరుకి కూడా అవకాశం లేకపోవడం నిరుద్యోగులు పట్ల శాపమని ఆయన అన్నారు. పోస్టులు కేటాయించిన టైంలో 34 పోస్టులు ఉండగా, అందులో కనీసం ఎస్సీ పురుషులు ఎస్సీ మహిళలకు ఒక పోస్ట్ అయినా కేటాయించకపోవడం పై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీలు సాధించి, పీజీలు సాధించిన వాళ్లు ఎంతోమంది ఎస్సీ నిరుద్యోగులు ఉన్నారని అందులో మహిళలు ఉన్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వం విడుదల చేసిన పశువైద్య శాఖ నోటిఫికేషన్‌లో ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించి, నిరుద్యోగులకు ఆదుకోవాలని నిరుద్యోగి కోప్పల జోగారావు కోరారు.

కాలువ నిర్మాణ పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు కీర్తిరాయి చెరువు గట్టు దగ్గర 240 మీటర్లు పొడవున 8.60 లక్షల రూపాయలతో నిర్మించనున్న కాలువ పనులకు, 210 మీటర్లు పొడవున 10 లక్షల రూపాయలతో నిర్మించనున్న రహదారి పనులను మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో అన్ని వార్డులలో దశల వారిగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ టి.నాగేంద్ర కుమార్. వైస్ చైర్మన్లు బోర బుజ్జి, మీసాల సురేష్‌బాబు, కౌన్సిలర్లు గుజ్జు జోగారావు. దురాశంకర్ పండా సవర సోమేశ్వరరావు. పి.అజయ్. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ దబ్బీరు భవాని. వైకాపా నాయకులు త్యాడీ అంబటి ఆనంద్, బల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాలను సీపీఐ శ్రేణులు పరిశీలన

విశాలాంధ్ర-కంచిలి : మండలంలోని కుంబరి నౌగాం పంచాయతీలోని పలు గ్రామాల్లో పంట పొలాలను సీపీఐ నాయకులు పరిశీలించారు. సీపీఐ ఇచ్ఛాపురం నియోజకవర్గ ఇన్చార్జి సాలిన నారాయణ స్వామి ఆధ్వర్యం మంగళవారం సీపీఐ శ్రేణులు ఆయా గ్రామాల్లో వరి పంట పొలాలను పరిశీలించారు. రైతుల్ని అడిగి పంట నష్టాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నారాయణ స్వామి మాట్లాడుతూ రైతులకు నీరు అందించటంలో అధికారులు విఫలమయ్యారని, దీంతో పంటలకు తీవ్ర నష్టం జరిగింది అన్నారు. ఒకవైపు నీరు లేక మరో వైపు దోమ పోటు తో రైతులు తీవ్ర నష్టం ఎదుర్కోవలసి వచ్చింది అని వెంటనే అధికారులు గ్రామాల్లో సందర్శించి పంట నష్టం అంచనా వేసి నివేదికలు పై అధికారులకు పంపి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకూ సీపీఐ పోరాడుతుందని రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు అయినింటి లోకనాథం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలతో సమాజాభివృద్ధి

ఘనంగా ఎన్ఎసిఎల్ వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : పరిశ్రమల ఏర్పాటుతో సమాజాభివృద్ధి సాధ్యమని ఎన్ఎసిఎల్ ఉపాధ్యక్షుడు కే శేషగిరిరావు అన్నారు. మండలంలోని ఎన్ఎసిఎల్ (అరినామ్ అక్కివలస)లో పరిశ్రమ వ్యవస్థాపకులు దివంగత కెవికె రాజు జయంతి సందర్భంగా మంగళవారం వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమాజ శ్రేయస్సు ధ్యేయంగా పనిచేసిన కెవికె రాజు ఆశయ సాధనకు అనుగుణంగా సిబ్బంది ముందుకు సాగాలన్నారు. పర్యావరణ పరిరక్షణ ఉత్పాదకరంగంలో ముందంజ వేసేందుకు సంఘటితంగా పనిచేయాలన్నారు. హెచ్ పి డి హెడ్ కే శ్యామ్ ప్రసాద్ విభాగాధిపతులు పీఎస్ వి ఎస్ ఎస్ వర్మ, గోవిందరావు, పార్వతి కుమార్ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీలో ఉత్తమ ఫలితాలు సాధించిన పరిశ్రమలో పనిచేస్తున్న ఉద్యోగుల పిల్లలకు ప్రోత్సాహకాలను అందజేశారు. పరిశ్రమలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న సిబ్బందిని సత్కరించారు. తొలుత దివంగత కె.వికె రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

సవరపేటలో పారిశుధ్య కార్యక్రమం

విశాలాంధ్ర-సంతబొమ్మాలి : ఈ మండలం గోవిందపురం పంచాయతీ సవరపేట గ్రామంలో గోవిందపురం పంచాయితీ సర్పంచ్ రామిరెడ్డి ఆధ్వర్యంలో, మంగళవారం. పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఆ గ్రామంలో కాలువలలో ఉన్న చెత్తను తొలగించి, బ్లీచింగ్ పౌడర్ వేయించారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు. రెయ్యి ప్రసాద్ రెడ్డి, గోవిందపురం పంచాయతీ కార్యదర్శి యస్ డిల్లేశ్వరరావు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు ఉన్నారు.

శ్రీముఖలింగం దేవాలయానికి రూ. 1,95,467 ఆదాయం

విశాలాంధ్ర-జలుమూరు : మండలం శ్రీముఖ లింగేశ్వర పుణ్యక్షేత్రంలో రెండవ సోమవారం సందర్భంగా భక్తుల నుంచి స్వామికి రూ. 1,95,467 ఆదాయం సమకూరినట్లు ఈఓ పి.ప్రభాకరరావు ఒక ప్రకటనలో తెలిపారు. కార్తీక మాసం ద్వితీయ సోమవారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. స్థలపురాణం, పుస్తకాల విక్రయం, స్వామివారి ప్రత్యేక దర్శనం, కేశఖండనం, హుండీ, ప్రసాదం విక్రయాలు తదితర వారి నుంచి ఈ ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు.

ఎస్‌జిఎఫ్ సభ్యులు బాలయ్యకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని డి.గొనపపుట్టుగ గ్రామానికి చెందిన బడియ బాలయ్యకు ఎస్‌జిఎఫ్ సభ్యులు ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇటీవల ప్రమాదానికి గురైన బడియా బాలయ్య కాళ్లకు నడుము భాగానికి తీవ్ర గాయాలయ్యాయి వైద్యం కోసం అధిక మొత్తంలో ఖర్చు చేయడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. అదే గ్రామానికి చెందిన గ్రామ యువత ద్వారా ఎస్ జి ఎఫ్ సభ్యులు సమాచారం తెలుసుకొని మంగళవారం బడియ బాలయ్యకు 5 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని స్థానిక ఎంపీటీసీ చందాన పూర్ణచంద్రుడు చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, గ్రామస్తులు, ఎస్ జి ఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

జ్యోతీరావ్‌పూలే 133వ వర్థంతి

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: మహాత్మా జ్యోతిరావు పూలే వర్థంతి సందర్భంగా రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు తన క్యాంప్ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈసందర్భంగా మంత్రి ధర్మాన మాట్లాడుతూ మన దేశాన బ్రిటిష్ పాలన ఉన్న రోజుల్లో దేశం ప్రజలందరూ చదువుకోవాలి, అందరికీ విద్య అందాలి, వారికి అన్ని హక్కులు దక్కాలని ఆశించారన్నారు. వెనుకబడిన తరగతులు అభ్యున్నతి సాధించాలని, అలానే పేద,ధనిక వర్గాల మధ్య అంతరాలు తగ్గాలని కృషి చేశారు. స్త్రీ విద్యను ఎంతగానో ప్రోత్సహించారు. ఆయన భార్య సావిత్రీ బాయి పూలే కృషిచేశారు. వారు వేసిన పునాదులు మీదనే నేడు అన్ని రాష్ట్రాలూ నాణ్యమైన విద్య అందించేందుకు ప్రణాళికలు అమలుచేస్తూ ఉన్నాయన్నారు. ముఖ్యంగా అన్ని వర్గాలకూ విద్యావకా శాలు దక్కుతున్నాయి. విద్య ద్వారా సమాజంలో అంతరాలు తగ్గుతాయి అనే స్థితికి రాగలుగుతు న్నాం అంటే ఇందుకు కారణం పూలే వేసిన పునాదులే అన్నారు.

పొందూరు : బడుగు వర్గాల అభ్యున్నతికి మహాత్మా జ్యోతిరావు

పూలే స్ఫూర్తి సమసమాజం నిర్మాణానికి అజేయమని ఏపీ శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. మంగళవారం పొందూరు మండలం కేశవదాసుపురంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్థంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సభాపతి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరింత నిర్మాణాత్మకంగా బీసీల అభ్యున్నతికి పునరంకితం అవుదామని పిలుపునిచ్చారు. ఈ నలుగున్నరేళ్ల కాలంలో బీసీలను బ్యాక్ బోన్ కులాలుగా మార్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. దానిలో భాగంగా 56 బీసీ కార్పోరేషన్లు ఏర్పాటు చేసి వారికి ప్రాధాన్యత ఇచ్చారని ఆయన గుర్తుచేశారు. మూఢ నమ్మకాలను తొలగిస్తే తప్ప ప్రజలు చైతన్యవంతులు కారని జ్యోతి రావు పూలే ఉద్యమించారని పేర్కొన్నారు.స్త్రీ విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, వితంతువులు కష్టాలను చూసి పూలే చలించిపోయారని సభాపతి ఆళ్లనాని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కిల్లి నాగేశ్వరరావు జెడ్పీటీసీ లొలుగు కాంతారావు, మండల పార్టీ అధ్యక్షుడు పప్పల రమేష్ కుమార్ పి ఏ సి ఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి స్థానిక సర్పంచ్ మజ్జి శైలజ స్థానిక నాయకులు మజ్జి సన్యాసి నాయుడు మార్కెట్ కమిటీ చైర్మన్ బడాన సునీల్ వైస్ ఎంపీపీ ప్రతినిధి వందాన సూరపునాయుడు తదితర వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం టౌన్: జ్యోతిరావ్‌పూలే 133వ వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి స్థానిక 80 ఫీట్ రోడ్ నందు గల తెలుగు దేశం పార్టీ కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు కూన రవి కుమార్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ సామాజిక అసమానతలపై అలుపెరుగని పోరాటం

చేసినవారని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషిచేసిన మహనీయులు, మహిళలకు విద్య ద్వారా సామజ అభివృద్ధి కలుగుతుందని నమ్మిన గొప్ప సంఘ సంస్కర్త, సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు ఫ్యూలే అన్నారు. నివాళులర్పించిన వారిలో జిల్లా ఉపాధ్యక్షులు పీఎంజె బాబు, గాండ్ల-తెలికుల సాధికారిక సమితి రాష్ట్ర సభ్యులు కొమనాపల్లి వెంకట రామ రాజు, తోట రాము తదితరులు పాల్గొన్నారు.

నరసన్నపేట: స్వాతంత్ర్య సమరయోధులు, జ్యోతిరావుపూలే వెనుకబడిన తరగతులకు వెన్నుముక అని ఎంపిపి, ఆరంగి మురళీధర్ అన్నారు. మంగళవారం స్థానిక వైసిపి కార్యాలయంలో జ్యోతిరావుపూలే వర్థంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపిపి, మురళీధర్ పూలమాల వేసి, నివాళులర్పించారు. బ్రిటీష్‌ల పాలనలో అణగారిన వర్గాల కోసం, మహిళా హక్కుల కోసం పోరాటం చేసి, అహర్నిశలు తన జీవితాన్ని వెనుకబడిన వర్గాలకు అంకితం చేసిన పూలే ఆశయాలకు అనుగుణంగా నేటి ప్రజలు నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, చింతు రామారావు, కెసిహెచ్‌బి.గుప్తా, వాన వెంకట గోవిందరాజులు, సురంగి నర్సింగరావు, రాజాపు అప్పన్న, బొబ్బాది ఈశ్వరరావు, తోట భార్గవ్, దుల్ల వెంకటరమణ, కోటిపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం టౌన్ : జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు

పిట్టా చంద్రపతిరావు ఆధ్వర్యంలో మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి కార్యక్రమం, స్థానిక జ్యోతిరావ్‌పూలే పార్కులో గల తన విగ్రహం వద్ద నివాళులర్పించి ఆ మహానుబావుని ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా చంద్రపతిరావు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచినప్పటికీ బీసీ/ఓబీసీలకు రాజ్యాంగం ఫలాలు తగినంతగా అందలేదన్నారు. అన్నీ రాజకీయ పార్టీలు, బీసీ కుల సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి బోయని గోవింద రాజులు, కంఠ వేణు, అమిరుల్లా బేగ్, పసగాధ రామక్రిష్ణ ఆర్. మంగరాజు, కాదుర్ల వీరస్వామి, కాయితీ వెంకట రమణ, పాలేన ప్రసాద్, అడపాక రాంబాబు, ఆర్. సురేంద్ర, కోరాడ హరి గోపాల్, తిప్పన గాంధీ, గద్దెబోయని క్రిష్ణ ఎల్. అనంతరావు, విజయ లక్ష్మణ, కురుపూరు గజపతిరావు, పేరూరు శ్రీనివాస్. తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

ఖచ్చితమైన జాబితా తయారు చేస్తాం

రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ, ఓటర్ల జాబితా పరిశీలకులు జె.శ్యామలరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం : ఖచ్చితమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ, ఓటర్ల జాబితా పరిశీలకులు జె. శ్యామలరావు అన్నారు. మంగళవారం కలెక్టరెట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశంలో ఆయన మాట్లాడుతూ డ్రాఫ్ట్ పబ్లికేషన్ రోజు నుంచి ఇప్పటివరకు ఓటర్ల జాబితా సవరణలో తీసుకుంటున్న చర్యలను వివరించారు. అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన పలు సమస్యలను నమోదు చేసుకుని, లిఖితపూర్వకంగా . సమర్పించిన వినతులను తీసుకున్నారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలకు లోబడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని, అత్యంత పారదర్శకంగా జాబితాలను తయారు చేస్తామని హామీ ఇచ్చారు. టి.డి.పి ప్రతినిధి కూన రవి కుమార్ మాట్లాడుతూ కొన్ని చనిపోయిన వారి ఓట్లు, డబల్ ఎంట్రీల తొలగింపు చేపట్టాలని, కొత్త ఓటర్ల నమోదు జాబితాలను తమకు అందజేయాలని సూచించారు. బిజెపి ప్రతినిధులు బిర్లంగి ఉమామహేశ్వరరావు, చల్లా వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ సూపర్ సీనియర్ సిటిజన్లకు ఓటర్ల జాబితాలో ప్రత్యేక గుర్తింపు మార్కు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు రౌతు శంకర రావు మాట్లాడుతూ, ఓటర్ల జాబితా పట్ల తమకు ఎటువంటి అభ్యంతరాలు లేవని, పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారు. సమావేశంలో కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ రాజకీయ పార్టీల సమన్వయంతో నమోదు ప్రకీయ జరుగుతోందని, ప్రతీ వారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నియోజకవర్గ స్థాయిలోనూ, జిల్లా స్థాయిలోనూ సమావేశాలు నిర్వహించి వారి సూచనలు సలహాలు పరిగణలోనికి తీసుకువడం జరుగుతుందన్నారు. సి.పి.ఎం ప్రతినిధి డి గోవింద రావు, కాంగ్రెస్ ప్రతినిధి గోవింద మల్లిబాబు, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాలం అశోక్, మాజీ ఎమ్మెల్యేలు బగ్గు రమణమూర్తి, కలమట వెంకటరమణ, గుండ లక్ష్మీదేవి తదితరులు తమ తమ నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితాలో సమస్యలను తెలిపారు. ఈ సమావేశాల్లో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, సహాయ కలెక్టరేట్ రాఘవేంద్ర మీనా, ఇంచార్జ్ డిఆర్ఓ జయదేవి, శ్రీకాకుళం, పలాస ఆర్డిఓలు సిహెచ్ రంగయ్య, భరత్ నాయక్ పాల్గొన్నారు.

జగనన్న సీఎం కావడం ప్రజల అదృష్టం - స్పీకర్ తమ్మినేని

విశాలాంధ్ర-పొందూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం రాష్ట్ర ప్రజానీకం చేసుకున్న అదృష్టమని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. మంగళవారం పొందూరు మండలం భగవాన్ దాస్ పేట మరియు కేశవ దాసు పురం గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు ముఖ్యమంత్రి అమలు చేస్తున్న నవరత్న పథకాలు తీరుతెన్నులను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అవి ఎంత వరకూ ప్రజలకు మేలు చేకూరాయో వివరించారు. సంక్షేమ పథకాలు లబ్ధిదారులు నేరుగా అందుతున్నాయని ఇది ప్రజలు అదృష్టమన్నారు.పాదయాత్ర లో ప్రజలు పడుతున్న కష్టాలు చూసి చలించిపోయిన జగనన్న సీఎం అయిన వెంటనే నవరత్నాలు పథకాలు అమలు చేశారన్నారు.పేద ప్రజానీకం కష్టాలు నెరవేర్చడం ధ్యేయంగా కంకణం కట్టుకున్నారన్నారు. ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టిన హామీలు నాలుగున్నర యాళ్లలో 99శాతం నెరవేర్చిన ఘనత జగనన్నకు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కిల్లి నాగేశ్వరరావు,జెడ్పీటీసీ లోలుగు కాంతారావు,మండల పార్టీ అధ్యక్షుడు పప్ప ల రమేష్ కుమార్ స్థానిక సర్పంచ్లు మజ్జి శైలజ మొకర శంకర రావు పి ఏ సి ఎస్ అధ్యక్షులు కొంచాడ రమణ మూర్తివైస్ ఎంపీపీ ప్రతినిధి వందన సూరాపు నాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ బడాన సునీల్ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కిల్లన సూర్యారావు,మరియు వైఎస్ఆర్ పార్టీ సర్పంచ్లు, ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

దళిత మహిళకు జనసేన మద్దతు

విశాలాంధ్ర-పోలాకి : ఇటీవల చీడివలసలో జరిగిన సంఘటనపై జనసేన మండల పార్టీ స్పందించింది. మంగళవారం పోలాకి మండలం చిడీవలస గ్రామంలో దళిత మహిళపై కొందరు దాడికి పాల్పడడంతో న్యాయం కోసం ఆందోళన చేస్తుందని అందుకు మద్దత్తుగా జనసేన పార్టీ అండగా ఉంటున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు నందుపిల్లి దండాసి తెలిపారు. మంగళవారం తన స్వగ్రామం చీడివలస వెళ్లి దళిత మహిళా పోరాటంకు మద్దత్తు తెలిపారు. తనకి తీవ్రమైన గాయం చేశారని తను ఇంకా చావు బతుకుల మధ్య పోరాడుతుందని ఆవేదన చెందారు. ఇప్పటివరకు దాడికి కారణమైన వారిని అరెస్ట్ చేయలేదని వాళ్ళపై చర్యలు తీసుకోలేదని అన్నారు. జరిగిన సంఘటనపై స్థానికులు వివరంగా తెలియజేయడం జరిగిందని అన్నారు. అందుకు బాధిత మహిళ కు న్యాయం జరిగే వరకు తోడుగా ఉంటామని చెప్పినట్లు చెప్పారు.దాడిలో భాగంగా కొన్ని ఆటోలు కూడా ధ్వంసం చేశారని ఇవన్నీ గమనించడం మీదట పై అధికారులకు తెలియజేయుటకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల స్థాయి నాయకులు లావేటి బుజ్జమ్మ దాసరి రాము కదిరి గురయ్యా చెక్క ఎర్రయ్య గుజ్జల జగదీష్ నిమ్మడ శాంతారావు గురు అప్పలరాజు మరియు అధిక సంఖ్యలో జనసైనికులు పాల్గొని బాధిత మద్దతు ప్రకటించారు.

పట్టుపురంలో భవిష్యత్‌కు గ్యారెంటీ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలం పట్టుపురం గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంను మంగళవారం టిడిపి నాయకులు ప్రతి ఇంటికి తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానూ చేపట్టబోయే పథకాలు గురించి ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి రాగానే తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒకొక్కరికి ఏడాదికి రూ. 15వేలు, ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్ళు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ. 1500లు దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్‌లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 20 లక్షల మంది యువతకు ఉపాధి, నిరుగ్యోగులకు యువగళం నిధి నుంచి నెలకు రూ. 3వేలు నిరుద్యోగ భృతి, ప్రతి రైతుకు ఏటా రూ. 20వేలు ఆర్థిక సహాయం తదితర సంక్షేమ పథకాలు అందించటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిట్టి సింహాచలం, బొడ్డవు రామారావు, బొడ్డవు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించండి : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

విశాలాంధ్ర-హిరమండలం : మరో నాలుగు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయి పాతపట్నం నియోజకవర్గంలో వైస్సార్సీపీ పార్టీ ఫ్యాన్ గుర్తు పై పోటీ చేస్తున్నాను అత్యంత మెజారిటీతో నన్ను గెలిపించాలని పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మంగళవారం హిరమండలం 3 సచివాలయపరిధిలో ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో ఎమ్మెల్యే శాంతి పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన మహానుభావుడు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి అని అభివృద్ధి అంటే ఇలా ఉంటుందని చేసి చూపించిన సీఎం జగనన్న ను మళ్ళీ మళ్ళీ ముఖ్యమంత్రిని చేద్దామని పిలుపునిచ్చారు. జగనన్న కు కులం లేదు, మతం లేదు, రాజకీయం లేదు అర్హత ఉంటే చాలు ఏ అధికారి ఏ వైస్సార్సీపీ నాయకులు వద్ద కు వెళ్లకుండా నేరుగా ఇంటికే సంక్షేమ పథకాలు అని ఎమ్మెల్యే వెల్లడించారు. సచివాలయం పరిధిలో రూ.25.50 కోట్లు లబ్ధి చేకూరినట్లు తెలిపారు. అనంతరం వైస్సార్సీపీ జెండాను కార్యకర్తలతో ఎమ్మెల్యే ఎగురవేశారు. జై జగన్.. జై రెడ్డి శాంతి నాయకత్వం వర్ధిల్లాలని నాయకులు జై జై లు పలికారు.. ఈ కార్యక్రమంలో జె సి ఎస్ మండల కన్వీనర్ అందవరం వెంకట్ సురేష్, వై స్ ఎంపీపీ ప్రతినిధి వి చిన్నారావు, ఎంపీడీఓ బి శైలజ, ఈఓ పిఆర్‌డిపి నాగమణి, ఎంఎల్ఓ సిహెచ్ రాజా, సర్పంచ్‌లు డి.సుందరమ్మ, వంజరాపు చిరంజీవి, పొట్నూరు సింహాచలం, గ్రామ వాలంటీర్లు, వైస్సార్సీపీ నాయకులు, అల్లు కృష్ణారావు, వి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

గురజాడ విద్య సంస్థలలో ట్రేడ్ ఫెయిర్ గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: మునసబుపేట గురజాడ విద్యాసంస్థల గాయత్రీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ మేనేజ్మెంట్లో నవంబర్ 30వ తారీఖున స్కాలర్స్ బజార్ అని పేరుపై ఒక రోజు ట్రేడ్ ఫెయిర్ జరుగుతున్నట్లు కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విభాగాధిపతి వంగా మహేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు పలు వ్యాపారులను సంప్రదించి, ఆయా వ్యాపారుల నుంచి ఉత్పత్తులను, సేవలను ప్రదర్శిస్తారని , తద్వారా విద్యార్థులలో వ్యాపార వాణిజ్యపరమైన, నైపుణ్య మెలకువలను నేర్చుకోవచ్చున్నారు. ఈ సందర్భంగా గురుజాడ విద్యాసంస్థల అధినేత జీవీ స్వామి నాయుడు ట్రేడ్ ఫెయిర్ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అంబటి రంగారావు, ప్రిన్సిపాల్ పూలఖండం శ్రీనివాసరావు, కంప్యూటర్స్ విభాగాధిపతి పొన్నన సీతారామ నాయుడు, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిభిరాలను వినియోగించుకోవాలి

పశువైద్యకారి డాక్టర్ కిరణ్‌కుమార్

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : గ్రామాల్లో వివిధ సంస్థలు ఏర్పాటు చేస్తున్న ఉచిత పశువైద్య శిభిరాలను పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలం గుడివాడ గ్రామంలో రిలయన్స్ పౌండేషన్ ఆద్వర్యంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిభిరంతో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 200 పశువులకు గర్భకోశ, చూలు, పొదుగు వాపు తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే నట్టల నివారణ మందులను దూడలకు వేశారు. అనంతరం డాక్టర్ పాడిరైతులకు పలుసూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ప్రతినిధులు, పాడిరైతులు పాల్గొన్నారు.

బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ రిజిస్ట్రేషన్ చేయాలి

విశాలాంధ్ర-నరసన్నపేట : బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ నమోదు త్వరితగతిన చేయించాలని టిడిపి పట్టణ అధ్యక్షులు, కింజరాపు రామారావు అన్నారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంఛార్జ్, బగ్గు రమణమూర్తి జన్మదిన వేడుకలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ప్రతినిధులు, గొద్దు చిట్టిబాబు, ముంగి విజయ్‌కుమార్, వూణ్ణ వేంకటేశ్వరరావు, కోరాడ రామచంద్రరావు, సరివల్లి మధు, బోయిన సతీష్, సదాశివుని రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో వినియోగదారుల దినోత్సవం

విశాలాంధ్ర-హిరమండలం : 38వ జాతీయ వినియోగదారుల దినోత్సవ అవగాహన కార్యక్రమం మంగళవారం హిర మండలం ఆర్టీసీ కాంప్లెక్స్‌కు ఎదురుగా ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్వహించారు, ఈ సందర్భంగా వినియోగదారుల ఫోరం అధ్యక్షులు అందవరం వెంకట్ సురేష్ మాట్లాడుతూ ప్రతీ ఒక్క వినియోగదారుడు వస్తువులు కొనేటప్పుడు వస్తువు నాణ్యత, ఖచ్చితమైన ధర తదితరవిషయాలు తెలుసు కోవాలని, అప్పుడే వినియోగదారుడు మోసపోడానికి వీలు ఉండదని, వినియోగదారుని హక్కులు గురుంచి, పరిరక్షణ చట్టాలు గూర్చి తెలియజేశారు. వినియోగదారుల హెల్ప్ లైన్ 1967.. అని ఎవరైనా మోసపోయే టప్పుడు హెల్ప్ లైన్ లో పిర్యాదు చెయ్యాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ ఎస్ కృష్ణవేణి, విద్యార్థునిలు, ఉపాధ్యాయునిలు, పొట్నూరు సింహ చలం.. తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ల పంపిణీ

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా మంజూ కాబడిన ఉచిత గ్యాస్ కనెక్షన్లను కొళిగాం పంచాయితీలో మంగళవారం పంపిణీ చేసారు. నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త పిరియా సాయిరాజ్ మహిళా లబ్ధిదారులకు సర్పంచ్ సతోష్ ముండల్‌తో కలిసి గ్యాస్ కనెక్షన్లు అందజేస్తూ ప్రతీ మహిళా ఆరోగ్యవంతంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వర రావు, ఎమ్పీపి బోర పుష్ప, జెడ్పీటీసి ఉప్పాడ నారాయణమ్మ, మండల పార్టీ అధ్యక్షులు పాతిర్ల రాజశేఖర్, మండల జే.సి.ఎస్ అధ్యక్షులు ఆశి పురుషోత్తం, వైస్ ఎమ్పీపి దువ్వు వివేకానంద, కారంగి మోహన్ రావు, ఉప్పాడ రాజు, నర్తు శివాజీ, రంపత్ని చిట్టిబాబు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలు అక్రమిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ప్రభుత్వ స్థలాలను ఎవరైన అక్రమిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని రెవెన్యూ అధికారి శివకుమార్ అన్నారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, టెక్కలిశాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొత్తపేట టిడిపి పార్టీ నాయకులు పిర్యాదుల మేరకు తహసీల్దార్ జామి ఈశ్వరమ్మ ఆదేశాలమేరకు మంగళవారం ఆర్ఐ, వీఆర్వో, సర్వేయర్‌లు అక్రమణదారులు అక్రమించిన ప్రభుత్వ స్థలాన్ని వారు పరిశీలించారు. ప్రభుత్వ స్థలాలను అక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఈ స్థలాలలో ఇళ్లు, భవనాలు నిర్మించినా వాటిని తొలగించటం జరుగుతుందని, ఈ విషయాలన్ని అక్రమణదారులు తెలుసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట మాజీ ఎంపీటీసీ మక్క లక్ష్మణరావు, టిడిపి నాయకులు ధర్మాన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలేకు నివాళులు

విశాలాంధ్ర-సోంపేట : సామాజిక ఉద్యమనేత, బడుగు, బలహీనవర్గాల నాయకుడు, స్వాతంత్ర్య పోరాటంలో క్రియాశీలక నాయకుడు మహాత్మా జ్యోతిరావుపూలే 133వ వర్ధంతి సందర్భంగా సోంపేటలో మంగళవారం ఆయన చిత్రపటం వద్ద బీసీ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బలహీనవర్గాల పక్షాన నిలిచి వారిని చైతన్యపర్చి అనేక పోరాటాలకు ముందుండి నడిపించిన మహాత్ముడు జ్యోతిరావు పూలే ఆదర్శనీయుడని అన్నారు. ఆయన విగ్రహం ఏర్పాటుకు సోంపేట అయ్యప్ప గుడి సమీపంలో గల చిల్డ్రన్స్‌పార్కులో ఆయన విగ్రహ నిర్మాణానికి ప్రభుత్వం అవకాశం ఇవ్వాలని పార్కు అభివృద్ధికి అవకాశం ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో బీన ఢిల్లీరావు, బీన ఆనంద్, పిట్ట హేమచంద్ర, రెల్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల హృదయాలలో స్థిరస్థాయిగా నిలుస్తారు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మెళియపుట్టి : అర్హులైన నిరుపేదలకు పట్టాలను అందించి బృహత్ కార్యక్రమాన్ని చేపట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల హృదయాలలో స్థిరస్థాయిగా నిలుస్తారని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. తహసిల్దార్ సరోజినీ ఆధ్వర్యంలో కమల కల్యాణ మండపంలో మంగళవారం సాయంత్రం జరిగిన పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ జిల్లాలో 40 శాతం మంది లబ్దిదారుల్లో పాతపట్నం నియోజకవర్గ పరిధిలోనే ఉండడంతో సంతోషాన్ని వ్యక్తపరిచారు. జగన్మోహన్ రెడ్డి చేపట్టిన భూసంస్కరణల కార్యక్రమంలో భాగంగా సమానత్వం తెచ్చే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే క్రమంలో భాగంగా అవినీతి, లంచం వంటి వాటికి ఆస్కారం లేకుండా పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. జాయింట్ కలెక్టర్ నవీన్ మాట్లాడుతు చాలా కాలం తర్వాత పెద్ద ఎత్తున భూ సంస్కరణలు జరిపి అర్హులైన ప్రతి పేదవానికి భూ పట్టాలను పంపిణీ చేయడం ఆనందదాయకమని తెలియజేస్తూనే జిల్లాలో సుమారు 2100 మంది లబ్దిదారులకు సుమారుగా 1200 ఎకరాల భూమిని అందివ్వగా పాతపట్నం నియోజకవర్గ పరిధిలో సుమారు 800 పైగా లబ్దిదారులుగా ఉన్నారని అందులో మెళియాపుట్టి మండలంలో సుమారు 241 మంది లబ్దిదారులకు సుమారు 131 ఎకరాల భూమికి సంబంధిత పట్టాలు అందిస్తున్నట్టు తెలిపారు. అర్హులైన నిరుపేదలకు పట్టాల పంపిణీ చేస్తూనే క్షేత్రస్థాయిలో ఉన్న మేరకు పట్టాదారుపాస్ పుస్తకంలో నమోదయిందని, పట్టాలో ఉన్నది మిగతా రెవెన్యూ రికార్డుల్లో సైతం పక్కాగా ఉంటుందని అనేక అంశాలు గూర్చి తెలియజేస్తూనే పట్టాలు ఇచ్చే ముందే అడంగల్, రెవెన్యూ రికార్డ్ ఉంటుందని, ఎవరు ఎక్కడ ఇటువంటి ఇబ్బంది పడవలసిన అవసరం లేదని, ఎక్కడైనా ఏదైనా సమస్య వచ్చినట్లయితే రెవెన్యూ అధికారులకు సంప్రదించాలన్నారు. సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ మాట్లాడుతూ ఈ పట్టాల పంపిణీ ద్వారా న్యాయం చేకూరు తుందన్నారు. ఈ పట్టాల పంపిణీ కార్యక్రమంలో వారితో పాటు జెడ్పీటీసీ గూడ ఎండయ్య, ఎంపీపీ ప్రతినిధి బైపోతు ఉదయ్ కుమార్, తహశీల్దారు సరోజిని, పిఎసిఎస్ అధ్యక్షులు యు. బాలరాజు, మాజీ మండల అధ్యక్షులు మాడుగుల రామారావు, పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళలు, వివిధ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి - ఎంపీడీవో

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : కేంద్రప్రభుత్వం రాష్ట్రంలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు పై అవగాహన పెంచుకోవాలని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. ఫణీంద్రకుమార్ అన్నారు. ఆయన మంగళవారం మండలంలో గల పట్టుపురం, కొత్తపేట పంచాయతీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అందజేస్తోందని, వీటిపై గ్రామీణ స్థాయిలో చాలా మందికి అవగాహన లేకపోవడం వల్ల లబ్ధి చేకూరడం లేదని ప్రభుత్వం దృష్టికి వచ్చిన సందర్భంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, వాటి ఉపయోగాలు, ఎవరు వీటికి అర్హులు అనే పూర్తి సమాచారాన్ని అట్టడుగు స్థాయి వర్గాల ప్రజలకు వివరంగా చెప్పేందుకే ఈ కార్యక్రమాన్ని రూపొందించారని తెలిపారు. ఇప్పటికే లబ్ధి పొందిన వారి నుంచి కొన్ని సూచనలు, సలహాలు సేకరించామన్నారు. ఈ సంక్షేమ పథకాల గురించి ప్రజలు ఏమను కుంటున్నారో వారిని అడిగి తెలుసుకోనుమన్నారు. అనంతరం ప్రధానమంత్రి యోజన పథకం కార్డులను, ఉజ్వల గ్యాస్ కలక్షన్‌లను లబ్దిదారులకు పంపిణీ చేశారు. అలాగే కేంద్రప్రభుత్వ పథకాలను

వివరించిన 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దుక్క రోజారామక్రిష్ణ, డిటి ఆర్. మధు, ఎస్ఆర్‌జీఎస్ ఏపీవో జి. హరిప్రసాద్, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మెట్ట తిరుమలరావు, ఉప్పాడ శ్యామలరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

అన్నివర్గాల సంక్షేమమే జగనన్న ధ్యేయం: ఎంపీపీ దాసు

విశాలాంధ్ర-సోంపేట : అన్నివర్గాల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర అభివృద్దే పరమావధిగా భావించి ఎక్కడా అవినీతికి తావు లేకుండా, వివక్షకు తావు లేకుండా అసమానతలులేని ఉన్నత సమాజ నిర్మాణమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నిర్విరామంగా కృషి చేస్తున్నారని సోంపేట ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు పేర్కొన్నారు. ఏపీ జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని మంగళవారం బారువ మేజర్ పంచాయతీలో సర్పంచ్ ఎర్ర రజనీ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ దళారి వ్యవస్థను నిర్మూలించాలన్న సదుద్దేశ్యంతో వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి ఎటువంటి అవక తవకలకు ఆస్కారం లేకుండా అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌దేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో అవినీతిపై మాట్లాడే ప్రతిపక్ష నేత ఒక్కడు లేడంటే అది వైఎస్ జగన్ గొప్పతనమని కొనియాడారు. గ్రామస్థాయిలో ప్రజలకు మరింత మెరుగైన పాలన అందిం చేందుకు వేల కోట్ల రూపాయల ఖర్చుకు వెనుకాడకుండా సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి వేలాదిమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి మహాత్మాగాంధీ కలలు గన్న గ్రామస్వరాజ్యాన్ని ఆవిష్కరించిన ఘనత వైఎస్ జగన్‌దేనని అన్నారు. ఈ సందర్భంగా బారువ సచివాలయం 1 పరిధిలో సంక్షేమ పథకాలు ద్వారా అందించిన 29 కోట్ల రూపాయలకు సంబంధించి డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించి వివరించారు. అనంతరం పార్టీ పతాకాన్ని వైకాపా నాయకులు, కార్యకర్తలు సమక్షంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో శిలగాన భాస్కరరావు, బుద్దాన శ్రీకృష్ణ, బత్తుల బాబూరావు, పెద్దింటి రాజు, ఈఓ వరప్రసాదరావు, భువనేశ్వర పాణిగ్రాహి, అమర లోకనాథం, కర్రి సత్యం, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల నుంచే సమర శంఖారావం

- సర్పంచులు ఉత్సవ విగ్రహాలు కాదు
- గ్రామ సమాచారం వికాస పత్రంలో
- ఆత్మీయ సమావేశంలో జిల్లా అధ్యక్షులు

విశాలాంధ్ర-ఆమదాలవలస: పంచాయతీల అభివృద్ధిని కోరుతూ గ్రామాల నుంచే ప్రభుత్వంపై సమర శంఖారావం పూరించ నున్నామని జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గొండు శంకర్రావు ఉద్ఘ టించారు. స్థానిక కళ్యాణ మండపంలో మంగళవారం జరిగిన నియోజకవర్గ సర్పం చుల సంఘం అధ్యక్షులు బొడ్డేపల్లి గౌరీపతి రావు అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సమావే శంలో మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేయవలసిన ప్రభుత్వం పంచాయతీలకు సమాంతర సచివాలయ వ్యవస్థ రూపొం దించి సర్పంచులను ఉత్సవ విగ్రహాలు చేశా రని విమర్శించారు. గ్రామాభివృద్ధి దేశాభి వృద్ధి అని బహిరంగ ప్రకటనలు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యవస్థలను నిర్వీర్యం చేసి ప్రజాస్వామ్యాన్ని కించపరుస్తు న్నారని అన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు ఆనెపు రామకృష్ణ మాట్లాడుతూ రాజ్యాం గబద్ధంగా పంచాయతీలకు రావలసిన నిధులను ప్రభుత్వం దారి మళ్లిస్తోందని దుయ్యబట్టారు. గ్రామ సమస్యలను గ్రామ వికాస పత్రంలో పొందు పరచాలని సర్పంచు లకు సూచించారు. గ్రామం, మండలం, వర్గాల వారీగా జిల్లాస్థాయిలో సమావేశాలు నిర్వహించి సమస్యలను ప్రాధాన్య తా పరంగా ప్రణాళిక రూపొందించి పరిష్క రించేందుకు ప్రభుత్వాలకు అందజేయను న్నట్లు వివరించారు. రాష్ట్రాన్ని నాలుగు విభజించి క్షేత్రస్థాయి సమావేశాలు సేకరి స్తున్నట్లు సర్పంచుల సంఘం అధ్యక్షులు తెలిపారు.

10న శ్రీకాకుళంలో... జోన్ వన్ లోని శ్రీకాకుళంలో 10వ తేదీన సమావేశం నిర్వహించనున్నట్లు ఈ సమా వేశానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు హాజరవుతారని తెలిపారు. 11వ తేదీన కాకినాడలోను, 14వ తేదీన గుంటూరులోనూ రాయలసీమకు సంబంధించి 15వ తేదీన కడప లోను సర్పంచుల సంఘ సమా వేశాలు నిర్వహించనున్నట్లు వివరించారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తు న్న ప్రభుత్వం వారిపై దశల వారి ఉద్యమానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు. 14వ 15వ ఆర్థిక సంఘం నిధు లు దారి మళ్లించి పంచాయతీ అభివృద్ధిని కుంటి పరుస్తున్నారని

సర్పంచులు ముక్తకం ఠంతో అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజ లచే ఎన్నుకోబడ్డ సర్పంచులకు ముఖ్య మంత్రి కనీస గౌరవం ఇవ్వటం లేదని విమ ర్శించారు. శివాలయాల ముట్టడితో సర్పం చుల పోరాటం మొదలవుతుందని అలాగే మండల నియోజకవర్గ జిల్లాస్థాయి తోపాటు రాష్ట్రస్థాయిలోని అన్ని పంచాయతీరాజ్ కార్యాలయాలను ముట్టడించేందుకు ప్రణా ళిక రూపొందిస్తున్నామని అన్నారు.

నియోజకవర్గ కమిటీ ఏర్పాటు... ఆమదాలవలస నియోజకవర్గంలోని నాలుగు మండలాల సర్పంచులు సంఘాన్ని అధికారికంగా ప్రకటించారు. అధ్యక్షునిగా ఎస్ ఆర్ సి పేట సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతి రావు, ప్రధాన కార్యదర్శిగా ఇసుక పాలెం సర్పంచ్ పల్లె సురేష్, ఉపాధ్యక్షుడిగా గొర్లె అనంతరావు, కార్యదర్శిగా శివ సాయి, కోశాధికారిగా సిరి పురపు రమాదేవి లను నియమించినట్లు ప్రకటించారు. వీరి ద్వారా గ్రామ వికాస పత్రాన్ని రూపొందించి పంచా యతీ చాంబర్ బలోపేతానికి కృషి చేయా లని, తద్వారా ఉద్యమ సాధనకు జవస త్వాలు గ్రామాల నుంచే నింపాలి అని అన్నారు. సర్పంచుల సమైక్య నినాదంతో సమస్యల సాధనకై ఉమ్మడి ప్రణాళికను రూపొందించారు. గ్రామాలలో సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను కమిటీ ముందు పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల సర్పంచులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమం రాష్ట్రాభివృద్ధి

- ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్

విశాలాంధ్ర-కవిటి: జగనన్నతోనే ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని కవిటి మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం కవిటి మండలం డి.గొనపపుట్టుగ సచివాలయం పరిధిలోని ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్ ఇంటి ఇంటికి వెళ్లి గత తెదేపా ప్రభుత్వం పాలన ప్రస్తుత ప్రభుత్వం మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన పట్ల ప్రజలు అభిప్రాయం సేకరించి ప్రతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికి అందిస్తున్న లబ్ధిని, గ్రామానికి చేసిన అభివృద్ధిని తెలియజేస్తూ రానున్న కాలంలో జగనన్న చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించి రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని ఘన విజయాన్ని సాధించేలా దీవించాలని కోరారు. ఈ కార్యక్రమములో సర్పంచ్ బెందాళం కిరణ్ కుమార్ జయప్రకాష్, ఎంపీటీసీ సభ్యులు చందాన పూర్ణ చంద్రుడు, ఎంపీడీవో పి.సూర్యనారాయణ, ఏఎంసి వైస్ చైర్మన్ యలమంచిలి నీలయ్య,జెసిఎస్ కన్వీనర్ జల్లు యుగంధర్, సర్పంచ్ ప్రతినిధి పుల్లట జగదీశ్వరరావు, ఎంపీటీసీ ప్రతినిధి పిరియా ఆనందరావు, పిరియా వైకుంఠరావు, పిరియా శంకర్, కరగాన లోకనాథం, బతకల భాస్కరరావు, గొనప రాజు, జి.వెంకటకుమార్, గొనప మన్మథ రావు, జల్లు జనార్ధన, కొరికన ధనంజయ, సత్యం, గ్రామ పెద్దలు, వైఎస్సార్ సీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణను తొలగించిన రెవెన్యూ సిబ్బంది

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి మొగిలిపాడు సమీపంలో జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న చెరువు గర్భాన్ని ఓ వ్యక్తి ఆక్రమించుకొని ఇనుప కంచే వేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పలాస తాసిల్దార్ మధుసూదనరావు తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన ఇనుపకంచెను తొలగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను ఎవరైనా ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో భాజపా బైక్ ర్యాలీ

- గొంటి వీధిలో భాజపా ఎమ్మార్పీఎస్ కలిసి మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర-అరసవల్లి : ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో భాజపా బైక్ ర్యాలీ నిర్వహించింది. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం భాజపా ఎస్సీ మోర్చా రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు శ్రీకాకుళం జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బలగ సింహాద్రి అధ్యక్షతన బైక్ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీకు రాష్ట్ర అధ్యక్షుడు గుడిసె దేవానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు సూర్యమహల్ కూడలి స్వామీ వివేకానంద విగ్రహం వద్ద బైక్ ర్యాలీ ప్రారంభమైంది. రామలక్ష్మణ మీదుగా సాగింది. మధ్యలో మాదిగ బసీ(గొంటి) వీదిలో ప్రధాని మోదీ చిత్ర పటానికి ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు శ్రీనివాస్, తేజా, తిరుమల, కృష్ణ, గోవింద్ లతో కలిసి పాలాభిషేకం చేశారు దళిత మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. అక్కడ నుండి నేరుగా బైక్ ర్యాలీ భాజపా జెండాలతో భారత్ మాతా కీ జై అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ.. ర్యాలీ ఆర్ట్స్ కళాశాల రోడు కూడలి లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు సాగింది. అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన స్ఫూర్తిని భాజపా శ్రేణులు నిరంతరం గుర్తు చేస్తూ.. పని చేస్తుందని మీడియాను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమా మహేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అట్టాడ రవి బాబ్జీ, రాష్ట్ర ఈ - లైబ్రరీ ప్రముఖ చల్లా వెంకటేశ్వర రావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు దుక్క ఆదినారాయణ. ఎస్సీ మోర్చా కార్యవర్గసభ్యుడు దువురు రాజ్ కుమార్, ఎస్సీ మోర్చా నాయకులు రుప్ప రమేష్ బాబు, జిల్లా కార్యదర్శి సింగారపు కృష్ణారావు, కూన అన్నయ్య, ఓబీసీ మోర్చా అధ్యక్షులు గొలివి కరుణాకర్, యువ మోర్చా అధ్యక్షుడు బూరె నరేంద్ర చక్రవర్తి, శ్రీకాకుళం అసెంబ్లీ కో - కన్వీనర్ రావాడ పురుషోత్తం, జిల్లా ఉపాధ్యక్షుడు సాధూ కిరణ్, వన సోమేష్, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి గుజ్జల రాజు వెంకట్, మండల అధ్యక్షులు సోమేష్, చింతాడ అప్పారావు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ చిగిలి పల్లి రాజేష్, జిల్లా సోషల్ మీడియా కమిటీ సభ్యుడు సాదు మల్లేశ్వరరావు, బైరి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

వివాదరహిత గ్రామంగా హరికృష్ణపేట

జూనియర్ సివిల్ జడ్జి హరిప్రియ

విశాలాంధ్ర-జలుమూరు : జిల్లాలోని వివాహరహిత గ్రామంగా గుర్తింపు పొందిన మండలంలోని లింగాలవలస పంచాయతీ లోగల హరికృష్ణ పేట అని కోటబొమ్మాళి మండల జూనియర్ సివిల్ జడ్జ్ హరిప్రియ తెలిపారు. మంగళవారం మండలంలో న్యాయవిజ్ఞన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆమె మాట్లాడుతూ ఈ గ్రామం నుంచి ఎటువంటి సివిల్, క్రిమినల్, తగాదాలు లేకుండా వివాదరహిత గ్రామంగా ఉండటం చాలా శుభ పరిణామమని అన్నారు. అమ్మాయిలు వాట్స్అప్ నుంచి ఫ్రెండ్స్ ఫోన్‌కు మెసేజెస్ సెల్ పంపించకుండా తల్లిదండ్రులు శ్రద్ధవహిస్తున్నారని, ఈ విధంగా పర్యవేక్షణలో పిల్లలను పెంచితే వారు మంచి చదువులు చదివి మంచి ప్రయోజకులవుతారని తెలిపారు. స్థానిక ఎమ్మార్వో బి సత్యం ఎంపీడీవో. ఎల్వి అప్పారావు, సిఐ ప్రసాదరావులు మాట్లాడుతూ. గత పది సంవత్సరాలుగా ఆ గ్రామం నుండి ఒకక్క సివిల్ క్రిమినల్ కేసులు ఎటువంటివి రానందున వివాదరహిత గ్రామంగా గుర్తింపు పొందిందన్నారు. అదే విధంగా గ్రామానికి చెందినవారు చదువు విషయంలో మంచి పేరు తెచ్చుకొని బాగా అభివృద్ధి చెందితే మంచి పేరు వస్తుందని సూచించారు. సర్పంచ్ దుంగ స్వామి బాబు, నూకయ్య, వెంకట్రావులు మాట్లాడుతూ లింగాలవలస పంచాయతీ వివాదరహిత గ్రామంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ నరసింహమూర్తి, వాసుదేవరావు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు, న్యాయ విజ్ఞాన సదస్సుకు హాజరయ్యారు.